క్లుప్తంగా

లక్ష్మీనరసింహుడికి విశేష పూజలు

గుర్రంకొండ : మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం టీటీడీ ఆధ్వర్యంలో వేకువజామునే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈసందర్భంగా స్వామివారిని రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారిని సేవించుకొన్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

కురబలకోట: మండలంలోని చేనేతనగర్ వద్దనున్న గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నిర్మల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల నాలుగో తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 40 సీట్లు ఉన్నాయన్నారు. ప్రవేశ పరీక్ష అనంతరం మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9346183057 నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 47 మంది ఎంపిక

మదనపల్లె సిటీ : స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం మెయిన్‌టెక్ టెక్నాలజీ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. హెచ్ ఆర్ కేశవరెడ్డి క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి 47 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను కాలేజీ డైరెక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

ఏప్రిల్ 3న జ్యోతి ఉత్సవం

వాల్మీకిపురం : మండలంలోని శివపురం గ్రామంలో శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో ఏప్రిల్ 3వ తేదీన జ్యోతి ఉత్సవం నిర్వహించనున్నట్లు తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. 3వ తేదీ ఉదయం నుంచి జ్యోతులు తయారీ, సాయంత్రం జ్యోతి ఉత్సవం, సింహవాహనంపై అమ్మవారి ఊరేగింపు, 4న అగ్ని గుండ ప్రవేశం, జ్యోతి ప్రసాదం వినియోగం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శివపురం గ్రామస్తులు కోరారు.

బైరవేశ్వర ఆలయ ప్రారంభం

కురబలకోట: మండలంలోని మద్దిరెడ్డిగారిపల్లిలో శనివారం బైరవేశ్వర ఆలయాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. పూర్వికుల నుంచి ఇక్కడ గుడి చిన్నగా ఉండేది. దీనిని రూ.5 లక్షలకు పైగా వ్యయంతో బైసాని చంద్రశేఖర్‌రెడ్డి కొత్తగా కట్టించారు. మొరుసునాపు మహిళలు కొద్దేవర బొట్లు కార్యక్రమం కూడా ఇక్కడే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ ప్రారంభ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మదనపల్లె సిటీ: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. శనివారం మదనపల్లె మండలం ఆరోగ్యవరంలో అండర్ 14,17 సీనియర్ బాలురు, బాలికల 6వ ఏపీ అంతర్ రాష్ట్ర మినీ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. పోటీలను జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రెడ్డన్నశెట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. కార్యక్రమంలో పీడీలు సుధాకర్, అన్సర్, భాను, అల్‌బర్ట్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన వారు త్వరలో ఆగ్రాలో జరగనున్న అంతర్ రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి



వంట గదిని పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ లక్ష్మీపతి

వాల్మీకిపురం : విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని మదనపల్లి డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మీపతి అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాలు విద్యార్థులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే వడదెబ్బ పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.

సారా విక్రేత అరెస్టు

కేవీపల్లె : తొమ్మిది లీటర్ల సారాతోపాటు ఓ నిందితున్ని అరెస్ట్ చేసినట్లు పీలేరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. మండలంలోని జిల్లేళ్లమంద తాండా పంచాయతీ కరణంవారిపల్లెలో సారా విక్రయాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంతో శనివారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బి. రామునాయక్ సారా కలిగి ఉండగా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో

మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్ ఆసరా



అగ్రహారం ఆర్‌బీకేలో వైఎస్సార్ ఆసరా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న డ్వాక్రా మహిళలు



తంబళ్లపల్లె: సంబరాలు చేసుకుంటున్న సంఘమిత్రలు

నిమ్మనపల్లె : డ్వాక్రా సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి తోడుగా వైఎస్సార్ ఆసరా పథకం నిధులు ఎంతగానో ఉపయోగపడుతాయని వెలుగు ఏపీఎం రజనీకుమారి అన్నారు. శనివారం మూడోవిడత ఆసరా నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన కార్యక్రమాన్ని మండలంలోని అన్ని ఆర్‌బీకేలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా డ్వాక్రా మహిళలు వీక్షించారు. తవళంలో ఏపీఎం రజనీకుమారి పాల్గొని వైఎస్సార్ ఆసరా పథకంపై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. మండలంలోని 591 డ్వాక్రా సంఘాలలోని 5,112మంది సభ్యులకు రూ.5కోట్ల12లక్షల 86వేల 592 రూపాయలను సంఘాల పొదుపు ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమ చేసినట్లు తెలిపారు. సంఘం సభ్యులు సమావేశాల్లో తీర్మానం చేసి నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకోవాలని తెలిపారు. ఆసరా నిధులను ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మహదేవరెడ్డి, ఉషారాణి, వరలక్ష్మి, చంద్రాయుడు, వెంకటరత్న, శ్రీవాణి, పాపులమ్మ, రెడ్డెప్ప, వెలుగు సీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

తంబళ్లపల్లె : మహిళల అభివృద్ధి, సాధికారత సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు జరుపుకున్నారు. మహిళా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ముఖ్యమంత్రి మహిళా పక్షపాతిగా అన్ని రంగాల్లో ముందడుగు వేయించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సాఆర్ ఆసరా పథకం ద్వారా మూడవ విడత 601 సంఘాల్లోని 6,150 మంది సభ్యులకు రూ.5.07 కోట్లు విడుదల చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, ఎంపీటీసీ సభ్యురాలు సరోజమ్మ, బీసీ నాయకులు రామమూర్తి, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

ఆసరా సంబరాలు

బి.కొత్తకోట : వైఎస్సార్ ఆసరా పథకం నిధులను మహిళా సంఘాల ఖాతాలకు జమ చేసిన సందర్భంగా శనివారం స్థానిక వైఎస్సార్‌క్రాంతి పథం కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంచి మహిళా సంఘాల సభ్యులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రామచంద్ర మాట్లాడుతూ మూడో విడత ఆసరా పథకం కింద మండలానికి చెందిన 999 సంఘాల మహిళా సభ్యులకు రూ.11.40 ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని కొనియాడారు. కార్యక్రమంలో ఏఓ థామస్ రాజ్, ఏపీఎం మురళీ, సంఘమిత్రలు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక విద్యార్థులకు వరం

సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు సంచాలకులు కేవీ. శ్రీనివాసులురెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న కేవీ. శ్రీనివాసులురెడ్డి

పీలేరు : జగనన్న విద్యాకానుక పేద విద్యార్థులకు వరం లాంటిదని సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు సంచాలకులు కేవీ. శ్రీనివాసులురెడ్డి అన్నారు. వారం రోజుల క్రితం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పీలేరు మెయిన్ పాఠశాలను సందర్శించిన సమయంలో పలువురు విద్యార్థులు సమ దుస్తులు ధరించకపోవడం, షూలు ధరించకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. ఈక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు సంచాలకులు శనివారం పీలేరు మెయిన్ జెడ్పీ ఉన్నత పాఠశాల, అయ్యప్పరెడ్డి కాలనీలోని బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. జగనన్న విద్యాకానుక వస్తువులు ఉపయోగించుకోవడంలో పీలేరు విద్యార్థులు ముందు వరుసలో ఉన్నారని అభినందించారు. ఇదే విధంగా యూనిఫాం, షూ, బెల్టు, టై ప్రతి రోజూ వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో డీవైఈవో ఆనంద రెడ్డి, ఎంఈవో బాలాజీనాయక్, హెచ్‌ఎంలు ప్యారూఖాన్, జయమ్మ, రాష్ట్ర ఉర్దూ ఏఏఎంవో అబ్దుల్‌ఘని, జిల్లా సమగ్ర శిక్షణ సీఎంవో కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సామాజిక తనిఖీ బహిరంగ సభ

కూలీలు, రైతులు లేకుండానే సమావేశం

పీలేరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలు వెలిగి తీయడమే లక్ష్యంగా చేపట్టిన సామాజిక తనిఖీ బహిరంగ సభ తూతూ మంత్రంగా సాగింది. సామాజిక తనిఖీ సమాశానికి ఉపాధి కూలీలు, రైతులు రావడానికి కనీస ఆసక్తి చూపకపోవడం విశేషం. కేవలం తనిఖీ అధికారులు, ఉపాధి సిబ్బందితో సమావేశం ముగించారు. మండలంలో 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 ఏప్రిల్ 31వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై శనివారం స్థానిక సీఎల్ఆర్‌సీ భవన ఆవరణలో సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ఏడాది కాలంలో 1612 పనులు చేపట్టి రూ. 9 కోట్లకు పైగా ఖర్చు పెట్టి కేవలం రూ. 30 వేలు రికవరీకి ఆదేశించడంపై పలు విమర్శలకు తావిస్తోంది. సామాజిక తనిఖీ సమావేశంలో రాయచోటి ఏపీడీ రవికుమార్ మండలంలో జరిగిన పనులు, చెల్లించిన బిల్లులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిలో రూ. 6,89,78,958 విలువైన పనులు జరిగినట్లు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్‌లో రూ. 2,26,44,024 విలువైన పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనుల నిర్వహణలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన చిన్న చిన్న పొరపాట్లుకు రూ. 7 వేలు జరిమానా తోపాటు రూ. 30,904 రికవరీకి ఆదేశించినట్లు వివరించారు. మండలంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన ఆవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు చనిపోయాయని, వీటి స్థానంలో తిరిగి నాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ప్రకాష్, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, కలికిరి ఏపీడీ మధుబాబు, ఏపీవోలు చెన్నకేశవులు, శ్రీనివాసులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి సోపానాలు



నూతన వంగడాల సాగుపై సూచనలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

కలకడ : చిరుధాన్యాల సాగు ఆరోగ్యానికి, ఆదాయానికి సోపానాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జెఎస్ పాండురంగ అన్నారు. శనివారం మండలంలోని ముడియంవారిపల్లె పంచాయతీని సర్పంచ్ శాంతమ్మ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంగా దత్తత తీసుకుని వ్యవసాయ రంగంలో ప్రయోగాలను రైతులకు వివరించారు. పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు పండించడంతో రైతులు సాగు చేసిన పంటలకు డిమాండ్ పెరిగిందని గుర్తు చేశారు. నూతన వంగడాలను వినియోగించి రైతులు అధిక ఆదాయం పొందాలన్నారు. సర్పంచ్, గ్రామ రైతుల సహకారంతో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి రైతులు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ నవీన్, మాధురి, ఏఓ గౌరి, వీఏఏ రెడ్డి కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌లో విద్యార్థుల ప్రతిభ



ఎన్‌ఎంఎంఎస్ ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

మదనపల్లె సిటీ : మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలోని రామిరెడ్డిలేవుట్‌లోని శ్రీ వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ అర్హత పరీక్షకు 21 మంది ఎంపికయ్యారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాల నుంచి 80 మందికిపైగా పరీక్ష రాశారు. ఇందులో 21 మంది అర్హత సాధించి జిల్లాలో మొదటి స్థానం దక్కించుకున్నారు. శనివారం పాఠశాలలో ఎంపికై న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ..

మదనపల్లె మండలం సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అర్హత పరీక్షకు ఎంపికై నట్లు పాఠశాల హెచ్ఎం రుషికేవ తెలిపారు. అర్హత సాధించిన మధురిమ, ఆరుష్‌రాణాలను అభినంధించారు.

పీలేరులో ఐదుగురు ఎంపిక

పీలేరు రూరల్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆయా పాఠశాలలో హెచ్ఎంలు శివశంకరయ్య, పద్మావతి, సురేంద్రరెడ్డి తెలిపారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోటపల్లె జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు ఎం. జశ్వంత్, కోటపల్లె బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎస్. సోనియా, ఎం. మనోజ్ఞ, బి. అమృత, అలాగే ఉర్దూ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. అబ్దుల్ హమీద్ ఎంపికైనట్లు వివరించారు.

ఇద్దరు బాలికల ప్రతిభ

పెద్దతిప్పసముద్రం : మండలంలో ఇద్దరు విద్యార్థినులు ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్)కు ఎంపికైనట్లు ఎంఈఓ నారాయణ తెలిపారు. పీటీఎం తెలుగు హైస్కూల్, మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వీ.మాధవి, కే.యశస్వినిలు గత ఏడాది రాసిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం శంకరయ్య, ప్రిన్సిపాల్ శివకుమారి పేర్కొన్నారు. వీరు ఏడాదికి రూ.12 వేల చొప్పున ప్రభుత్వం నాలుగేళ్ళ పాటు స్కాలర్ షిప్ మంజూరుకు అర్హత సాధించారన్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాలికలను అభినందించారు.

బి.కొత్తకోట : మండలంలోని గోళ్లపల్లె జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి చక్రి నితిన్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలో ప్రతిభ చాటాడని హెచ్ఎం కాంతారావు శనివారం తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో నితిన్ జనరల్ కేటగిరిలో 20వ ర్యాంకు సాధించాడని తెలిపారు.

ఐదుగురు మోడల్‌స్కూల్ విద్యార్థులు..

రామసముద్రం: రామసముద్రం మోడల్‌స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ మునస్వామినాయక్ తెలిపారు. ఎం.కీర్తన, ఎల్.మేఘన, జె.అలేఖ్య, ఎం.గంగోత్రి,ఎస్.వినయ్‌లు ఎంపికై నట్లు తెలిపారు. నేషన్‌ల మెరిట్ మీన్స్‌స్కాలర్‌షిప్‌కు ఎంపికై న విద్యార్థులకు స్కాలర్‌షిప్ వస్తుందని తెలిపారు.

వేలం ద్వారా పంచాయతీకి ఆదాయం

వాల్మీకిపురం : వాల్మీకిపురం గ్రామ పంచాయతీకి సంబంధించి శనివారం జరిగిన వేలంలో పంచాయతీకి రూ.19,31,000 ఆదాయం వచ్చినట్లు ఈఓ ఉదయ్ కుమార్ తెలిపారు. మదనపల్లి డీఎల్‌పీఓ జయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట పోటాపోటీగా సాగాయి. వారపు సంత రూ. 9,61,000, దినసరి మార్కెట్ రూ.5,00,000, ప్రైవేటు బస్టాండ్ రూ.3,58,000, జంతువధశాల రూ.1,12,000 లకు వేలంలో పాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, ఈఓఆర్‌డీ శకుంతల, ఉప సర్పంచ్ కేశవ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోండి

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ హబ్ సెంటర్ నుండు టైలరింగ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 18- 30 వయస్సు మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


28న తిరుపతిలో ఆర్టీసీ సీపీఎస్ సమావేశం

మదనపల్లె సిటీ: రాష్ట్ర ప్రజా రవాణాశాఖ (ఆర్టీసీ) ఉద్యోగుల పొదుపు, పరపతి సహకార సంఘం లిమిటెడ్ (సీసీఎస్), ఎస్ఎంయూఏ పాలక మండలి రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం తిరుపతిలో ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు సీసీఎస్ పాలమండలి సభ్యులు పి.వినోద్‌కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు, సీసీఎస్ వైస్ చైర్మన్, ఈడీ(ఏ) కోటేశ్వరరావు హాజరుకాన్నున్నట్లు తెలిపారు.

హార్సిలీహిల్స్‌పై అంధకారం

బి.కొత్తకోట : మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై శనివారం రాత్రి అంధకారం అలుముకొంది. గత ఏడాది డిసెంబర్ 28న కలెక్టర్ పీఎస్.గిరీషా కొండపై కొత్తగా ఏర్పాటు చేసిన ఐదు హైమాస్‌లైట్లను ప్రారంభించారు. అయితే ఈ లైట్లను వినియోగించే విద్యుత్ కోసం డిస్కంకు మీటర్ల కోసం దరఖాస్తులు చేసుకోకపోవడంతో అధికారులు శనివారం సాయంత్రం డిస్కం అధికారులు విద్యుత్ కనెక్షన్లను డిస్కం సిబ్బంది తొలగించారు.

సీజ్ చేసిన వాహనాలు వేలం



వేలం నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐ,ఎస్ఐలు

బి.కొత్తకోట : కర్ణాటక మద్యం తరలిస్తూ స్థానిక పోలీసులకు పట్టుబడిన వాహనాలకు శనివారం పోలీసు అధికారులు వేలం నిర్వహించారు. 200 మంది వరకు పాల్గొని అధిక ధరలకు పాడగా రూ.11.79 లక్షల ఆదాయం సమకూరింది. కర్ణాటకను అక్రమంగా మద్యం తరలిస్తున్న సమయాల్లో పోలీసులు దాడులు నిర్వహించి వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 17 బైక్‌లు, మూడు ఆటోలు, రెండు కార్లను వేలంలో విక్రయించేందుకు ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కేశప్ప, సీఐ శివాంజనేయులు, ఎస్ఐలు రామమోహన్, సుకుమార్ వేలం నిర్వహించగా స్థానికులు పాటల్లో పాల్గొన్నారు. వాహనాలను దక్కించుకునేందుకు స్థానికులు పోటీపడి వేలం పాడారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయాలి

వాల్మీకిపురం: ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేయాలని వ్యవసాయశాఖ అధికారి హేమలత అన్నారు. శనివారం మండలంలోని టి.సాకిరేవుపల్లిలో అమ్ములు, నవనీత రైతులు ప్రకృతి పద్ధతిలో పండించిన వరి పంటను వీఏఏ, వీఎస్‌ఏలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి పద్ధతిలో పండించిన వరి పంటపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వరి పొలంలో మిత్ర పురుగులు ఎక్కువగా ఉన్నాయని, శత్రు పురుగులు తక్కువ ఉన్నాయన్నారు. ఇలానే ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

11 బస్తాల రేషన్‌బియ్యం స్వాధీనం

మదనపల్లె : ఆటోలో అక్రమంగా 11 బస్తాల రేషన్‌బియ్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్‌చేసినట్లు టూ టౌన్ సీఐ మురళీకృష్ణ తెలిపారు. పట్టణంలోని బాబుకాలనీకి చెందిన గురికాని రామాంజులు ఏపీ03-టీఈ-1001 ఆటోలో అక్రమంగా రేషన్‌బియ్యం తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు ఎస్‌బీఐ కాలనీ వద్ద తనిఖీలు చేయగా రూ.8,800 విలువచేసే 11 బస్తాల రేషన్ బియ్యం కనిపించిందన్నారు. దీంతో ఆటోయజమాని అయిన రామాంజులును అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్టీ పునరుద్ధరణ తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

మదనపల్లె : వాల్మీకి, బోయ కులస్తుల చిరకాల కోరిక ఎస్టీ పునరుద్ధరణపై రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి(వీఆర్ఎస్ఎస్) వ్యవస్థాపకులు పొదల నరసింహులు, బొగ్గిటికృష్ణమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. వాల్మీకి, బోయల స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ సభ్యులు శ్యామూల్ ఆనంద్‌కుమార్ సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. 1956 ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత కొందరు స్వార్థపరులు, రాజకీయ నాయకుల కారణంగా వాల్మీకి, బోయలను మైదాన, కొండ ప్రాంతాలకు చెందిన వ్యక్తులుగా వర్గీకరించి బీసీలు, ఎస్టీలుగా గుర్తించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు బోయలు, వాల్మీకులు తమకు గతంలో ఉన్నటువంటి ఎస్టీ రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని పోరాటాలు, ఉద్యమాలు చేస్తూనే ఉన్నప్పటికీ ఆశయం మాత్రం నెరవేరలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమలోని నాలుగుజిల్లాల్లోని బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేసిందని, మిగిలిన జిల్లాల్లోని వాల్మీకులు దుర్భరపరిస్థితుల్లోనే ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బోయ, వాల్మీకులందరినీ ఎస్టీ జాబితాలో చేరిస్తే అందరికీ న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఎస్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఉడుంశంకర, జిల్లా కార్యదర్శి మారాకృష్ణమూర్తి, పూలకుంట్ల హరిబాబు, రెడ్డెప్ప, చెంగల్రాయుడు, శ్రీనివాసులు, ఎస్.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన ఆస్పత్రి సిబ్బందిని సస్పెండ్ చేయాలి

- బాధితుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవడంలో జాప్యం
- మెడికల్ సూపరింటెంటెండ్ కార్యాలయం ఎదుట సీపీఐ నిరసన



మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకుల నిరసన

మదనపల్లె : ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి మెటర్నటీ వార్డులో పేషంట్ల వద్ద డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడిన సిబ్బందిని సస్పెండ్ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు కృష్ణప్ప మాట్లాడారు. ఈనెల 14న భార్యను ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించిన సీఆర్‌పీఎఫ్ జవాన్ మనోహర్‌రెడ్డి తన వద్ద ఆస్పత్రి సిబ్బంది వైద్యసేవలకు లంచం వసూలు చేశారన్నారు. పురిటిబిడ్డకు శరీరంపై బొబ్బలు ఏర్పడి చికిత్సలు అందించమంటే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లమన్నారని, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై పత్రికాముఖంగా ఆరోపించడమే కాకుండా సూపరింటెండెంట్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై పత్రికల్లో ప్రముఖంగా వార్తలు వచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించి వెళ్లారన్నారు. అయితే ఇప్పటివరకు అవినీతి ఆరోపణలపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో యథేచ్ఛగా అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అవినీతికి పాల్పడిన సిబ్బందిని సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రెడ్డెప్ప, దేవా, తిరుమల, రవి, చంద్రశేఖర్, నవీన్, శోభ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైన్సుఫేర్‌కు కన్నెమడుగు విద్యార్థి



మ్యాన్‌హోల్ డివైజ్‌ను చూపుతున్న విద్యార్థి మహమ్మద్‌సిరాజ్, టీచర్ రమణమ్మ

తంబళ్లపల్లె: న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి సైన్సుఫేర్‌కు కన్నెమడుగు విద్యార్థి ఎంపికై నట్లు హెచ్ఎం సుబ్రమణ్యం శనివారం తెలిపారు. తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు జెడ్పీఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి.మహమ్మద్‌సిరాజ్ తయారు చేసిన మ్యాన్‌హోల్‌ను శుభ్ర పరిచే పరికరంపై ఈనెల 23, 24 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్సుఫేర్‌లో పాల్గొని డెమో ఇచ్చాడు. ఈ ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. గైడ్ టీచర్లుగా రమణమ్మ, పిఎల్ఎస్ శాస్త్రిల సూచనలతో ఆ పరికరాన్ని రూపొందించాడు. పరికరంలో మూడు భాగాలు ఒకటి కెమరా మ్యాన్‌హోల్‌లో ఉన్న చెత్తాచెదారాన్ని గమనించడానికి సులభతరం. దీన్ని సెల్‌ఫోన్‌కు కనెక్ట్ చేసుకోవచ్చు. కట్టర్ సాయంతో చెత్తను ముక్కలు ముక్కలుగా తయారు చేయవచ్చు. ఈ పరికరాన్ని ఉపయోగించడానికి చాలా సులభంగా ఉంటుంది. ఒక చోట నుంచి మరో చోటికి తరలించవచ్చు. దీనికి వ్యాక్యుమ్ క్లీనర్ అమర్చితే ఇంట్లో చెత్తను కూడా తొలగించుకోవచ్చునని విద్యార్థి తెలిపాడు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి సైన్సు ఫేర్‌లో డెమో ఇవ్వనున్నట్లు చెప్పాడు. విద్యార్థి ప్రతిభను సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ సభ్యులు మహేష్, రామకృష్ణారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న జడ్జి సాకె జ్యోతి

పీలేరు రూరల్ : గురుకుల విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాకే జ్యోతి అన్నారు. శనివారం స్థానిక కోటపల్లె గిరిజన బాలికల గురుకుల పాఠశాలను జడ్జి సందర్శించారు. పాఠశాల నందు వసతీ సౌకర్యాలు పరిశీలించారు. వంట గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గురుకుల విద్యార్థినుల చదువు, ఆరోగ్యం పట్ల సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా, సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువులో రాణించ ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, వార్డెన్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.